సాక్షి
విశాఖపట్నం

ఆదివారం । 20 । ఆగస్టు । 2023

న్యూస్‌రీల్

స్వాగతం.. ఆడ సింహం


గుజరాత్‌లోని సక్కర్‌బాగ్ జూ నుంచి విశాఖ తీసుకొచ్చిన ఆడ సింహం

ఆరిలోవ: జూ పార్కుకు కొత్త జంతువు వచ్చింది. జంతు మార్పిడి విధానం ద్వారా గుజరాత్‌లోని సక్కర్‌బాగ్ జూ పార్కు నుంచి ఆడ సింహం తీసుకొచ్చారు. సింహంతో పాటు అక్కడి జూ వైద్యుడు ప్రశాంత్, విశాఖ జూ వైద్యుడు ఫణీంద్ర, సిబ్బంది శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత విశాఖ జూకు చేరుకున్నారు. ఆడ సింహం బదులుగా విశాఖ జూ నుంచి ఒక జత అడవి కుక్కలను సక్కర్‌బాగ్ జూకు పంపిస్తున్నట్లు క్యూరేటర్ నందనీ సలారియా తెలిపారు. సింహం వయసు రెండున్నరేళ్లు ఉంటుందన్నారు. ప్రస్తుతం జూలో జత సింహాలు ఉన్నాయని, కొత్త సింహం రాకతో వాటి సంఖ్య మూడుకు చేరిందన్నారు. ఈ సింహం కొన్ని రోజుల పాటు క్వారంటైన్‌లో ఉంటుందని, తర్వాత ఎన్‌క్లోజర్‌లో విడిచి పెడతామని వెల్లడించారు.

మార్గదర్శి అక్రమాలపై కొనసాగిన సోదాలు

మధురవాడ: మార్గదర్శి అక్రమాలపై మధురవాడ బ్రాంచ్‌లో మూడో రోజు శనివారం కూడా తనిఖీలు జరిగాయి. పీఎంపాలెం మెయిన్ రోడ్డులోని మార్గదర్శి మధురవాడ శాఖలో సీబీసీఐడీ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, ఇతర శాఖల అధికారులు సాయంత్రం వరకు సోదాలు చేపట్టారు. డీఎస్పీ నాగేశ్వరి ఆధ్వర్యంలో మార్గదర్శి సిబ్బందితో పాటు చందాదారులను విచారించినట్లు సమాచారం. పలు రికార్డులను కూడా తనిఖీ చేసినట్లు తెలిసింది.

జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిల నియామకం

సాక్షి, విశాఖపట్నం: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జేసీఎస్ అర్బన్ క్లస్టర్ ఇన్‌చార్జిలను నియమించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని 33, 34, 35, 41వ వార్డుల క్లస్టర్ ఇన్‌చార్జిగా కోడిగుడ్ల శ్రీధర్, 36, 38, 39వ వార్డుల క్లస్టర్ ఇన్‌చార్జిగా మాసిపోగు రాజు, 28, 29,30, 37వ వార్డుల క్లస్టర్ ఇన్‌చార్జిగా కోనా వెంకట సన్యాసిరావు నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రద్దు

తాటిచెట్లపాలెం: విజయవాడ డివిజన్ పరిధిలో జరుగుతున్న భద్రతా పనుల నిమిత్తం గుంటూరు–విశాఖపట్నం–గుంటూరు మధ్య రాకపోకలు సాగించే సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఆయా తేదీల్లో రద్దు చేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ డీసీఎం త్రిపాఠి తెలిపారు. గుంటూరు–విశాఖపట్నం(17239/40) సింహాద్రి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు, తిరుగు ప్రయాణంలో ఈ నెల 20 నుంచి 22 వరకు రద్దయిందని పేర్కొన్నారు.

అంతర సర్వీసెస్ హ్యాండ్‌బాల్ విజేత ఎయిర్‌ఫోర్స్


ఎయిర్‌ఫోర్స్ జట్టుతో తలపడుతున్న నేవీ జట్టు

విశాఖ స్పోర్ట్స్: 37వ అంతర సర్వీసెస్ హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్‌ను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ జట్టు కైవసం చేసుకుంది. తూర్పు నావికా దళ కమాండ్ మైదానంలో శనివారం జరిగిన ఫైనల్‌లో 35–32 పాయింట్ల తేడాతో నావికా దళం జట్టుపై విజయం సాధించింది. చీఫ్ స్టాఫ్ ఆఫీసర్ రియర్ అడ్మిరల్ సంజయ్ ప్రదాన్ విజేతలకు ట్రోఫీలందించారు.చాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన ఆటగాళ్లతో సర్వీసెస్ జట్టు ఎంపిక కానుంది. శ్రీనగర్‌లో జరిగే హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్, గోవాలో జరిగే నేషనల్ గేమ్స్‌లో ఈ జట్టు పాల్గొననుంది.

ఆరోగ్యం.. ఆసరా

- ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొందిన వారికి కానుక
- ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన వారికి జీవనోపాధి భృతి
- రోజుకు రూ. 225.. లేదా నెలకు రూ. 5 వేల వరకు చెల్లింపు
- రోగి లేదా వారి బంధువుల బ్యాంకు ఖాతాలో డిశ్చార్జి రోజునే జమ



మహారాణిపేట : డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేద రోగులకు వరంగా మారింది. వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందజేసే ఆరోగ్యశ్రీ ఇప్పుడు ఆర్థికంగా సహకరిస్తూ 'ఆసరా'గా నిలుస్తోంది. ఆరోగ్యశ్రీ పరిధి విస్తరణ, చికిత్స అందించే వ్యాధుల సంఖ్య పెంచడం, క్యాన్సర్‌ను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకు రావడం వంటివి బాధితులకు ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి. పేద రోగులకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం అందించడంతో పాటు ఆ కుటుంబానికి ఆర్థిక సహకారం అందించేలా ఆసరా పేరిట వైఎస్సార్‌సీపీ సర్కారు జీవనోపాధి భృతినీ అందించడం రోగికి ఎంతో సాంత్వననిస్తోంది. ఆసరా ద్వారా రోగికి రోజుకు రూ.225 చొప్పున, నెలకు గరిష్టంగా రూ.5 వేల వరకు చెల్లిస్తోంది.

ఆరోగ్య శ్రీలోకి మరిన్ని వ్యాధులు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆరోగ్య పథకంలోకి మరిన్ని వ్యాధులను చేర్చి ప్రజలకు అండగా నిలిచింది. దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 1059 వ్యాధులను చేర్చి ఆరోగ్యశ్రీ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ తర్వాత దశల వారీగా కొత్త వ్యాధులను చేర్చారు. అటు తర్వాత అధికారం చేపట్టిన వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ఆరోగ్యశ్రీకి ప్రాణం పోశారు. క్యాన్సర్‌తో సహా అనేక దీర్ఘకాలిక రోగాలు, ఇతర వ్యాధులను దశల వారీగా ఆరోగ్యశ్రీ పరిధిలో చేర్చారు. ప్రస్తుతం 3,255 వ్యాధులకు చికిత్స అందిస్తున్నారు.

జిల్లాలో ఇలా..

విశాఖ జిల్లాలో మొత్తం 52 నెట్‌వర్క్ ఆస్పత్రులు, 20 డెంటల్ ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ పరిధిలో ఉన్నాయి. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 58,623 మందికి వివిధ రకాలైన శస్త్ర చికిత్సలు నిర్వహించారు. వీరి కోసం రూ.110 కోట్లు ఖర్చు చేశారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్న రోగికి వైద్యానంతరం ఆసరా కింద ఆర్థిక సహాయం అందిస్తున్నారు. రోజుకు రూ. 225 నుంచి నెలకు గరిష్టంగా రూ. 5 వేలు జీవనోపాధి భృతి అందజేస్తున్నారు. రోగి లేదా వారి బంధువుల బ్యాంకు ఖాతాలో రోగి డిశ్చార్జి అయిన రోజున జమ చేస్తున్నారు.

రోగి నుంచి జవాబుదారీతనానికి ప్రాధాన్యం

ఆరోగ్యశ్రీ సేవల్లో జవాబుదారీతనం, పారదర్శకత పెంచారు. ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు, శస్త్ర చికిత్సలు చేయించుకున్న తర్వాత రోగి తప్పనిసరిగా అభిప్రాయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేయాలి. ఆస్పత్రిలో ట్రీట్‌మెంట్ ఎలా ఉంది, వైద్యులు ఎలా సేవలందించారు, మందులు, ఆహారం ఎలా ఉన్నాయన్న అంశాలపై రోగి కన్ఫర్మేషన్ లెటర్‌పై సంతకం చేయాలి. ఆ తర్వాతే ఆస్పత్రికి బిల్లు చెల్లిస్తారు. అలాగే, వారం రోజుల తర్వాత సమీపంలోని ఆరోగ్యమిత్ర, ఏఎన్ఎం వచ్చి ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన రోగి ఆరోగ్యంపై ఆరా తీస్తారు. రోగి ఇచ్చిన సమాధానంపై ఆస్పత్రి బిల్లు ఆధారపడి ఉంటుంది. సేవలు బాగాలేవని రోగి చెబితే ఆ ఆస్పత్రికి బిల్లు చెల్లింపు నిలుపుదల చేస్తామని ఆరోగ్యశ్రీ అధికారులు చెబుతున్నారు.

నెల	రోగులు	జమైన నగదు
ఏప్రిల్	4097	రూ. 2.14 కోట్లు
మే	4,484	రూ.2.41 కోట్లు
జూన్	5,639	రూ.2.80 కోట్లు
జూలై	4,856	రూ.2.52 కోట్లు
మొత్తం	19,076	రూ.9.87 కోట్లు

పేద రోగులకు ఆసరా



ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన వారికి ఆసరా ఎంతో ఉపయోగకరంగా ఉంది. తెలుపు కార్డు కలిగిన పేద ప్రజలంతా ఆరోగ్యశ్రీ పరిధిలోకి వస్తున్నారు. ప్రభుత్వం గుర్తించిన అనేక ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు వైద్యం అందిస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందకుండా ఇబ్బంది పెడితే మా దృష్టికి తీసుకురావాలి. ఏ ఆస్పత్రిలోనైనా ఆరోగ్యశ్రీ వైద్యం అందకపోతే 104 నంబర్‌కు ఫోన్ చేయవచ్చు.

– డాక్టర్ కొటకల రాజేష్‌కుమార్, జిల్లా సమన్వయకర్త, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం

ఎంతో ఆసరాగా నిలిచింది



నాకు చర్మ వ్యాధి రావడంతో కేజీహెచ్‌లో చికిత్స పొందాను. చికిత్స తర్వాత నాకు ఆసరా సొమ్ము వచ్చింది. ఇది నాకెంతో ఉపయోగకరంగా ఉంది. కూలి పనిచేసుకుంటున్న నేను ఈ సొమ్మును కుటుంబ అవసరాలకు ఉపయోగించాను. గతంలో లేని విధంగా ఆరోగ్యశ్రీలో చికిత్స పొందిన వారికి ఆసరా ద్వారా డబ్బులు ఇవ్వటం చాలా సంతోషంగా ఉంది. సీఎంకు ధన్యవాదాలు.

– చీపురుపల్లి నూకరత్నం, సత్తిపాలెం, మాకవరపాలెం మండలం, అనకాపల్లి జిల్లా

ఉప ఎన్నికల్లోనూ
వైఎస్సార్‌సీపీ హవా!

- సర్పంచ్‌లు, వార్డు సభ్యుల్లో అధికార పార్టీ మద్దతుదార్ల సత్తా
- టీడీపీ, జనసేన, బీజేపీలు ఏకమైనా తప్పని ఓటమి



సాక్షి, విశాఖపట్నం: పంచాయతీలు, వార్డులకు జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ సత్తా చాటింది. ఇటు సర్పంచ్ స్థానాలు, అటు వార్డు సభ్యుల స్థానాల్లోనూ ఆ పార్టీ హవా కొనసాగింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఏడు సర్పంచ్, 93 వార్డు మెంబర్ స్థానాలకు నోటిఫికేషన్ జారీ అయింది. వీటిలో ఏకగ్రీవమైన స్థానాలు మినహా మిగిలిన వాటికి శనివారం ఎన్నికలు జరిగాయి. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించారు. అనంతరం అధికారులు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. విశాఖపట్నం జిల్లాలో ఒక సర్పంచ్, తొమ్మిది వార్డులు, అనకాపల్లి జిల్లాలో రెండు సర్పంచ్, 26 వార్డులు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో నాలుగు సర్పంచ్, 57 వార్డులకు నోటిఫికేషన్ ఇచ్చారు. మొత్తం ఏడు సర్పంచ్ స్థానాల్లో నాలుగు చోట్ల వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు, మూడు చోట్ల టీడీపీ బలపరచిన అభ్యర్థులు గెలుపొందారు. వీరిలో విశాఖ జిల్లా భీమిలి మండలం లక్ష్మీపురంలో లచ్చిబుగత జగదీశ్వరరావు (వైఎస్సార్‌సీపీ మద్దతుదారు)ను ఇదివరకే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో ఆయన తండ్రి సర్పంచ్‌గా ఉంటూ చనిపోవడంతో జగదీశ్వరరావుపై ఇతర పార్టీలు పోటీ పెట్టలేదు. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట సర్పంచ్ మరణించడంతో ఆయన భార్య సుంకర లక్ష్మి (టీడీపీ)పై సానుభూతితో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థిని బరిలో దించలేదు. దీంతో ఆ స్థానం ఏకగ్రీవమైంది. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఆకూరు మహిళా సర్పంచ్ మరణించడంతో ఆ స్థానానికి ఎన్నిక లేకుండా ఆమె ఆడపడుచు వైఎస్సార్‌సీపీ మద్దతుదారు కత్తుల సరస్వతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా అల్లూరి జిల్లాలో సీలేరుకు వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులు పాంగి దుర్గో, పెదకోడపల్లికి బట్టి చిట్టిబాబులు, శోభకోటకు టీడీపీ మద్దతుదారు శోభభూషణ్‌నాయుడులు, అనకాపల్లి జిల్లా కొరుప్రోలుకు కర్రి సూరివేణి (టీడీపీ మద్దతుదారు) సర్పంచ్‌లుగా గెలుపొందారు.

వార్డు స్థానాల్లోనూ అదే జోరు..

మరోవైపు వార్డు స్థానాల ఫలితాల్లోనూ వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులే అత్యధిక సంఖ్యలో విజయం సాధించారు. విశాఖపట్నం జిల్లాలో తొమ్మిది వార్డు స్థానాల్లో ఏకగ్రీవమైన ఎనిమిదితో పాటు ఎన్నికలు జరిగిన పెందుర్తి మండలం గొరపల్లి స్థానం కూడా వైఎస్సార్‌సీపీ మద్దతుదారులే గెలుపొందారు. అనకాపల్లిలో మొత్తం 26 స్థానాల్లో రెండు స్థానాలకు ఎన్నికలు జరగలేదు. 20 మంది వైఎస్సార్‌సీపీ మద్దతుదార్లు (14 స్థానాలు ఏకగ్రీవం) నలుగురు (ఇద్దరు ఏకగ్రీవం) టీడీపీ బలపరచిన వారు గెలిచారు. ఇక అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 57 స్థానాల్లో 43 ఏకగ్రీవం కాగా, 14 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. వీటిలో వైఎస్సార్‌సీపీ 11 స్థానాలు, టీడీపీ 2, ఒక స్థానంలో సీపీఐ(ఎం) బలపరిచిన అభ్యర్థి విజయం సాధించారు.

ఆ మూడూ ఏకమైనా..

ఈ ఉప ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు ఏకమైనా వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థుల విజయాన్ని ఆపలేకపోయాయి. పలుచోట్ల ఈ పార్టీల నాయకులు వార్డు స్థానాలను కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఓటుకు రూ.వేలతో ఓటర్లకు గాలం వేశారు. అయినప్పటికీ వైఎస్సార్‌సీపీ బలపరచిన వారికే జనం మెజార్టీ స్థానాలను కట్టబెట్టారు.

ఆరోగ్యశ్రీలో బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్


అపోలో ఆస్పత్రిలో బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్ ప్రారంభిస్తున్న మంత్రి విడదల రజని

ఆరిలోవ: బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని అన్నారు. హెల్త్‌సిటీలోని అపోలో ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్(బీఎంటీ) యూనిట్‌ను శనివారం ఆమె ప్రారంభించారు. యూనిట్ పనిచేసే విధానం, రోగులకు అందించే వైద్య సేవల గురించి ఆస్పత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అపోలో క్యాన్సర్ సెంటర్‌లో బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఇక్కడ చికిత్స పొందే వారికి ఆరోగ్య శ్రీ వర్తిస్తుందని.. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదలపై వైద్య భారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీలో 3,257 వ్యాధులను చేర్చినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో సుమారు 90 శాతం కుటుంబాలు ఈ సేవలు వినియోగించుకుంటున్నాయని చెప్పారు. పేద విద్యార్థులు ఎంబీబీఎస్ చదువుకునేలా రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం రూ.8,500 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. మొదటి విడతలో విజయనగరం, నంద్యాల, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నంలోని వైద్య కళాశాలల పనులు పూర్తయ్యాయని.. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి తరగతులు నిర్వహిస్తామన్నారు. ఒక్కో కళాశాలలో 150 సీట్లు చొప్పున 750 సీట్లు భర్తీ చేస్తున్నట్లు వెల్లడించారు.

చంద్రబాబు.. చంద్రబాబాగా..

చంద్రబాబు పాలనలో వైద్య రంగం నిర్లక్ష్యానికి గురైందని మంత్రి అన్నారు. అధికారంలో ఉండగా ప్రజలకు మేలు చేయని చంద్రబాబు.. ఇప్పుడు ఏదో చేస్తానని మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. మంత్రాల పేరుతో మాయమాటలు చెప్పి చంద్రబాబు కాస్తా చంద్రబాబాగా మారుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం జగన్ గ్రామస్థాయి నుంచి వైద్య రంగాన్ని పటిష్టం చేశారని, ఆయనపై ప్రజలు విశ్వాసంతో ఉన్నారన్నారు. అపోలో అంకాలజిస్ట్ డాక్టర్ రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్ పనితీరు, అందించే వైద్య సేవల గురించి వివరించారు. రాష్ట్రంలో ఇది మొదటి బీఎంటీ యూనిట్ అని వెల్లడించారు. కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, అపోలో రీజినల్ సీఈవో సుబ్రహ్మణ్యం, సీవోవో రామచంద్ర, వైద్యులు పాల్గొన్నారు.

బీఎల్‌వోకు నజరానా

- రూ. 10 వేలు ప్రకటించిన కలెక్టర్
- నూరు శాతం తనిఖీతో పాటు యాప్‌లో నమోదు
- కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున



మహారాణిపేట : గాజువాక నియోజకవర్గ పరిధిలో గల 159 పోలింగ్ కేంద్రం బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో) సునీత తన పరిధిలో నూరు శాతం తనిఖీలు చేసి, యాప్‌లో సైతం నమోదు చేయడం పట్ల కలెక్టర్ మల్లికార్జున అభినందనలు తెలిపారు. శనివారం ఓటర్ల నమోదు అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బీఎల్‌వో సునీత తన పరిధిలోని 585 ఇళ్లలో తనిఖీలు నిర్వహించడమే కాకుండా ఆ సమాచారాన్ని బీఎల్‌వో యాప్‌లో నూరు శాతం నమోదు చేశారని ప్రశంసించారు. అందరూ బీఎల్‌వోలు ఆమెను ఆదర్శంగా తీసుకుని జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలన్నారు. ఈ సందర్భంగా బీఎల్‌వో సునీతకు రూ.10,000 నజరానా మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. అధికారులు ఎన్నికల కమిషన్ పరిధికి లోబడి పని చేయాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జరుగుతున్న హౌస్ టూ హౌస్ వెరిఫికేషన్ ఈనెల 18 నాటికి 82.46 శాతానికి చేరుకుంటుందన్నారు. అయితే ఆన్‌లైన్‌లో కేవలం 20 శాతం మాత్రమే నమోదు అయిందని, మిగిలిన రెండు రోజుల్లో పూర్తి సమాచారాన్ని బీఎల్‌వో యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 25 శాతం కన్నా తక్కువ డేటా నమోదు చేసిన బీఎల్‌వోలు సోమ వారం నాటికి పురోగతి చూపించాలని, లేకపోతే సంబంధిత బీఎల్‌వోలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి బీఎల్‌వో నూరు శాతం తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈనెల 22 నాటికి రాజకీయ పార్టీలతో నిర్వహించే సమావేశాలకు సంబంధించి ప్రగతి నివేదిక తయారు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఓటరు నమోదు అధికారులు, 41 మంది సహాయ ఓటరు నమోదు అధికారులు, 198 మంది సూపర్‌వైజర్లు, 1945 మంది బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పూర్వపు డీఎంహెచ్‌వోపై ఆరోపణలు

విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

మహారాణిపేట: వైద్య ఆరోగ్యశాఖలో వివిధ పోస్టుల భర్తీలో ఆరోపణలు ఎదుర్కొంటున్న పూర్వపు డీఎంహెచ్‌వో డాక్టర్ కె.విజయలక్ష్మిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ మేరకు ప్రస్తుత డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావును రాష్ట్ర ఫ్యామిలీ వెల్ఫేర్ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రామిరెడ్డి ఆదేశించారు. గత ఏడాది జనవరి 8 నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి పనిచేశారు. ఆ సమయంలో విమ్స్‌లో ఎనస్తీషియా, ఉమ్మడి విశాఖ జిల్లాలో రేడియోగ్రాఫర్లు, ఈసీజీ, స్పీచ్ థెరపిస్ట్‌లు, వాచ్‌మెన్ పోస్టులు భర్తీ చేశారు. విమ్స్‌లో ఎనస్తీషియా విభాగంలో ఏడు పోస్టుల కోసం ప్రొవిజనల్ జాబితా విడుదల చేశారు. ఇందులో ఒకరు అనర్హుడు కావడంతో ఆ జాబితా నుంచి తొలగించారు. ఆరుగురితో తుది జాబితా విడుదల చేయగా.. ఒకరు విధుల్లో చేరలేదు. మిగిలిన ఐదుగురు విమ్స్‌లో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. అప్పటి డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, రిక్రూట్‌మెంట్ అధికారి, సీనియర్ మెడికల్ ఆఫీసర్(దేవాడ) డాక్టర్ స్టీఫెన్ రవీంద్ర ఆధ్వర్యంలో మెరిట్ జాబితా తయారు చేశారు. ఎంపికపై ఆరోపణలు రావడంతో రాష్ట్ర ఫ్యామిలీ వెల్ఫేర్ అండ్ పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ చర్యలకు ఉపక్రమించారు. దీనిపై రెండు రోజుల్లో విచారణ చేసి నివేదిక పంపాలని ప్రస్తుత డీఎంహెచ్‌వోను ఆదేశించారు. దీంతో అప్పటి ఎంపిక అధికారి డాక్టర్ రవీంద్రను పిలిపించి వివరాలు సేకరించారు. విమ్స్ అధికారులను సంప్రదించారు. రెండు రోజుల్లో ప్రాథమిక విచారణ నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి అందిస్తామని డీఎంహెచ్‌వో 'సాక్షి'కి తెలిపారు.

చిత్రం.. సజీవ సాక్ష్యం

ఆకట్టుకుంటున్న ఫొటో జర్నలిస్టుల ఎగ్జిబిషన్


చిత్ర ప్రదర్శనను తిలకిస్తున్న కమిషనర్ సాయికాంత్ వర్మ

ఏయూక్యాంపస్: వైజాగ్ ఫొటోగ్రాఫర్ జర్నలిస్టుల అసోసియేషన్(వీపీజేఏ) ఆధ్వర్యంలో అవార్డులు దక్కిన ఫొటోలతో జీవీఎంసీ మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ విశేషంగా ఆకట్టుకుంటోంది. జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ సాయికాంత్ వర్మ శనివారం ఈ చిత్ర ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. యుద్ధాలను సైతం ఆపగలిగే శక్తి ఫొటోలకు ఉంటుందన్నారు. నగరంలో కనువిందు చేసే సుందర దృశ్యాలను జర్నలిస్టులు ఎంతో కష్టపడి చిత్రీకరించి.. వాటిని ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ప్రతీ వ్యక్తి ఫొటోగ్రాఫర్‌గా మారిపోయిన రోజుల్లో మనం జీవిస్తున్నామన్నారు. 26 మంది ఫొటోగ్రాఫర్లు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన చిత్రాలను జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు, డాక్టర్ జహీర్ అహ్మద్, పలు పాఠశాలల విద్యార్థులు తిలకించారు. అసోసియేషన్ అధ్యక్షుడు పి.వి.ఎస్.మూర్తి, కార్యదర్శి జి.తిరుపతిరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఆదివారం కూడా ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుంది.

సాక్షి మీడియా గ్రూప్, ఆర్‌సీ ఎగ్జామ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో

వచ్చే నెల 3న గ్రూప్–2 ఉద్యోగ పరీక్షలపై
ఉచిత అవగాహన సదస్సు

- టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రామాణిక స్టడీ మెటీరియల్

సాక్షి, విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌లో భారీ ఎత్తున గ్రూప్–2 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. దాదాపు 1000 వరకు గ్రూప్–2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో గ్రామీణ విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో.. సాక్షిఎడ్యుకేషన్.కామ్ రాష్ట్రంలోని ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ ఆర్‌సీ ఎగ్జామ్స్‌తో కలిసి సెప్టెంబర్ 3వ తేదీన ఉదయం 9 నుంచి 12.30 వరకు విశాఖలోని రామా టాకీస్ దరి రీజనల్ కంటి ఆస్పత్రి ఎదురుగా గల డా.బి.ఆర్.అంబేడ్కర్ భవన్‌లో ఉచిత అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు సాక్షిఎడ్యుకేషన్.కామ్ తోడుగా ఉంటున్న విషయం మీ అందరికి తెలిసిందే.

లెజండరీ ఫ్యాకల్టీతో..

ఈ అవగాహన సదస్సుకు రాష్ట్రంలోనే లెజండరీ ఫ్యాకల్టీలైన బి.కృష్ణారెడ్డి (పాలిటీ), అబ్దుల్ కరీం (హిస్టరీ), సి.హరికృష్ణ (సైన్స్ అండ్ టెక్నాలజీ), ఎండీ పాషా (ఎకానమీ), ప్రొ. చింతా గణేష్ (సోషియాలజీ), మట్టపల్లి రాఘవేంద్ర(కరెంట్‌అఫైర్స్), శంకర్ రెడ్డి(మెంటల్ ఎబిలిటీ), జల్లు సద్గుణరావు (జాగ్రఫీ) లాంటి లెజండరీ ఫ్యాకల్టీలు హాజరుకానున్నారు. అవగాహన సదస్సుతో పాటు అదే రోజు టాలెంట్ టెస్ట్ నిర్వహించి జిల్లాలో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రామాణిక స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నారు. గ్రూప్–2కు కొత్త సిలబస్‌ను ప్రకటించిన నేపథ్యంలో ఈ అవగాహన సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడనుంది. అవగాహన సదస్సు, టాలెంట్ టెస్ట్‌కు హాజరయ్యే విద్యార్థులు ముందుగా 8985094499 నెంబర్‌కు తమ పేరు, ఫోన్ నెంబర్, జిల్లా వివరాలను వాట్సప్‌లో పంపాలి.

అవగాహన సదస్సు తేదీ :
సెప్టెంబర్ 3, 2023 (ఆదివారం)

వేదిక:
డా.బి.ఆర్.అంబేడ్కర్ భవన్,
రామాటాకీస్ దరి రీజనల్
కంటి ఆస్పత్రి ఎదురుగా విశాఖపట్నం

సమయం :
ఉదయం 9 నుంచి 12.30 వరకు

వివరాలు పంపించాల్సిన ఫోన్ నెంబర్ 8985094499

ట్రాన్స్‌జెండర్స్‌కు సమగ్ర ప్రభుత్వ సేవలు

సీతంపేట(విశాఖ ఉత్తర): ట్రాన్స్‌జెండర్స్ అవసరాలు గుర్తించి, వాటిని ఒకేచోట వారికి అందించడం ప్రభుత్వ ఉద్దేశమని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వికలాంగుల వెల్ఫేర్ విభాగం అడిషనల్ డైరెక్టర్ మాధవి అన్నారు. 'ట్రాన్స్ జెండర్స్-సమగ్ర ప్రభుత్వ సేవలు' అంశంపై జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ విభాగం, వీహెచ్ఎస్ సీడీసీ వన్ స్టాప్ సెంటర్ సంయుక్తంగా ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్స్‌కు ప్రభుత్వం ఓటరు గుర్తింపు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, హౌసింగ్ వంటి అవసరాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సుమారు 80 మంది ట్రాన్స్‌జెండర్స్ పాల్గొనగా 38 మంది ఓటరు నమోదు, 14 మంది ఆధార్ కార్డులు, 42 మంది ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా 18 మందికి ట్రాన్స్‌జెండర్స్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో దివ్యాంగులు, రెవెన్యూ, ఎన్నికల విభాగం, వన్‌స్టాప్ సిబ్బంది సౌమ్య, సిల్కు, భారతి, ప్రేమ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.


ట్రాన్స్ జెండర్లతో వికలాంగుల వెల్ఫేర్ విభాగం అడిషనల్ డైరెక్టర్ మాధవి

21, 22 తేదీల్లో ఎన్జీవో రాష్ట్ర మహా సభలు

మహారాణిపేట: విజయవాడలో ఈ నెల 21, 22 తేదీల్లో జరిగే ఎన్జీవో రాష్ట్ర మహా సభలకు విశాఖ నుంచి సుమారు 1000 మంది ఎన్జీవోలు తరలివెళ్తున్నారు. ఈ మేరకు ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు కె.ఈశ్వరరావు ఏర్పాట్లు చేస్తున్నారు. బస్సులు, కారులు, రైళ్లలో వీరంతా ఆదివారం రాత్రి బయలుదేరనున్నారు.

నగర మార్కెట్‌లోకి టాటా ఏస్ ఎలక్ట్రిక్

దొండపర్తి: నగర మార్కెట్‌లోకి టాటా ఏస్ ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనం అడుగుపెట్టింది. ఇండస్ట్రియల్ ఏరియాలో డీలర్ విష్ణు క్యారియర్స్ ఆధ్వర్యంలో అంబికా స్వీట్స్ అండ్ బేకరీ అధినేతలు గణేష్, శ్రీనివాస్ చేతుల మీదుగా మూడు వాహనాలను డెలివరీ చేశారు. ఈ సందర్భంగా విష్ణు క్యారియర్స్ ప్రతినిధులు మాట్లాడుతూ కేవలం రూ.1 రన్నింగ్ కాస్టుతో టాటా ఏస్ ఈవీ ఇప్పుడు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. 105 నిమిషాల్లో ఫాస్ట్ ఛార్జింగ్, 140 కిలోమీటర్ల రేంజ్, 6 ఏళ్ల బ్యాటరీ వారంటీ, అల్యూమినియం కంటైనర్ లోడ్ బాడీతో వాణిజ్య వాహన శ్రేణుల్లో ధీటైనదిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టాటా మోటార్స్ ప్రతినిధులు, వినియోగదారులు, ఫైనాన్షియర్స్, తదితరులు పాల్గొన్నారు.


టాటా ఏస్ ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాన్ని డెలివరీ చేస్తున్న విష్ణు క్యారియర్స్ ప్రతినిధులు

కుమ్మేసిన కింగ్స్.. గర్జించిన లయన్స్

ఉత్కంఠగా ఆంధ్రా ప్రీమియర్ లీగ్-2

విశాఖ స్పోర్ట్స్: వైఎస్ రాజశేఖరరెడ్డి ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఏపీఎల్ రెండో సీజన్ ఉత్కంఠగా సాగుతోంది. శనివారం జరిగిన తొలి మ్యాచ్‌లో బెజవాడ టైగర్స్‌పై రాయలసీమ కింగ్స్ జట్టు మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన రాయలసీమ కింగ్స్ లక్ష్య ఛేదనకే మొగ్గుచూపింది. గిరినాథ్ వేసిన తొలి ఓవర్‌లో ఒకే పరుగు చేసి బెజవాడ టైగర్స్ ఓపెనర్లు అభినవ్ 35 బంతుల్లో 44 (4x4, 2x6), మహీప్‌కుమార్ 44 బంతుల్లో 59(5x4, 3x6)తో తొలి వికెట్‌కు 89 జోడించారు. ఈ క్రమంలో 13.2 ఓవర్లలో టైగర్స్ 100 పరుగుల మార్క్‌ను దాటింది. తర్వాత రికీబుయ్(8), అవినాష్(7), మనీష్(14) ఔటయ్యారు. రాహుల్ 11, కెప్టెన్ షోయబ్ 3 పరుగులతో బెజవాడ టైగర్స్ ఐదు వికెట్లకు 152 పరుగుల వద్ద ఇన్నింగ్స్ ముగించింది. గిరినాథ్, హరిశంకర్, వినయ్, సాకేత్, కమరుద్దీన్ ఒక్కో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రాయలసీమ కింగ్స్ ఓపెనర్ అభిషేక్(9) 14 పరుగుల వద్ద పెవిలియన్‌కు చేరుకోగా, వంశీకృష్ణ(21) లెగ్ బిఫోర్‌గా లలిత్‌కు జట్టు స్కోర్ 59 పరుగుల వద్ద దొరికిపోయాడు. మరో ఓపెనర్ వీరారెడ్డికి కెప్టెన్ హనుమ విహారి తోడై స్కోర్‌ను 10 ఓవర్లు 78 పరుగులతో ముందుకు నడిపాడు. హనుమ విహారి(19) రాహుల్ బౌలింగ్‌లో షోయబ్‌కు క్యాచ్ ఇవ్వడంతో 108 పరుగుల వద్ద కింగ్స్ మూడో వికెట్ కోల్పోయింది. వీరారెడ్డి వ్యక్తిగత స్కోర్ 61 పరుగుల(5x4, 4x6) వద్ద షోయబ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. తర్వాత వచ్చిన వినయ్‌ను డకౌట్‌గా లలిత్ వెనక్కి పంపాడు. గిరినాథ్ 15 బంతుల్లో 25 పరుగుల(2x4, 1x6)తో చెలరేగడంతో మరో ఓవర్ ఉండగానే కింగ్స్ జట్టు ఏడు వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. సాయిశ్రవణ్, సంపత్ కుమార్ చెరో ఆరేసి పరుగులు చేసి వెనుదిరిగారు. లలిత్ మూడు, షోయబ్, రాహుల్, సాయితేజ ఒక్కో వికెట్ తీశారు.


అర్ధసెంచరీతో చెలరేగిన రాయలసీమ కింగ్స్ బ్యాటర్ వీరారెడ్డి

రైడర్స్ విజయాలకు బ్రేక్

విశాఖ స్పోర్ట్స్: వరస విజయాలతో దూసుకుపోతున్న కోస్టల్ రైడర్స్‌ను ఉత్తరాంధ్ర లయన్స్ నిలువరించింది. రెండో మ్యాచ్‌లో టాస్ గెలిచిన రైడర్స్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు దత్తా(7), ప్రణీత్(8)లను 24 పరుగులకే లయన్స్ వెనక్కి పంపారు. కెప్టెన్ రషీద్(20) ఇన్నింగ్స్ చక్కదిద్దే క్రమంలో తపస్వి బౌలింగ్‌లో వాసుకి క్యాచ్ ఇచ్చి వెనుతిరగడంతో 55 పరుగులకే మూడో వికెట్ కోల్పోయింది. హర్షవర్ధన్ 37 బంతుల్లో 44 (3x4, 5x6), మనోహర్(15)లతో కలిసి చిరంజీవి స్కోర్‌ను పరుగులెత్తించారు. అబ్దుల్లా(4)తో పాటు లేఖజ్ కేవలం ఒక్క పరుగుతో పెవిలియన్‌కు చేరారు. చిరంజీవి 23 బంతుల్లో 38(3x4, 2x6) పరుగులతో నిలవడంతో ఏడు వికెట్లకు 160 పరుగుల వద్ద ఇన్నింగ్స్ ముగిసింది. అయ్యప్ప మూడు, అజయ్ రెండు వికెట్లు తీయగా తపస్వి, పృథ్వీ చెరో వికెట్ పడగొట్టారు. ప్రతిగా బ్యాటింగ్‌కు దిగిన ఉత్తరాంధ్ర లయన్స్ బ్యాటర్లు ఆది నుంచే చెలరేగిపోయారు. ఓపెనర్లు గుల్ఫామ్ 19 బంతుల్లో 31(4x4, 2x6), కెప్టెన్ భరత్ 22 బంతుల్లో 54(6x4, 4x6)తో తొలి వికెట్‌కు 35 బంతుల్లోనే 77 పరుగులు జోడించారు. రాహుల్(12) ధాటిగానే ఆడగా 7.5 ఓవర్లలోనే 99 పరుగులకు జట్టు స్కోర్ చేరింది. తపస్వి(13), శ్రీనివాస్(11), శ్యామ్‌సుందర్(20) దూకుడుగానే ఆడగా... తేజస్వి(21), వాసు(0)అజేయంగా నిలిచి 17.3 ఓవర్లలోనే ఏడు వికెట్లకు 166 పరుగులు సాధించారు. సుదర్శన్ వేసిన బంతిని తేజస్వి డీప్ మిడ్ వికెట్ మీదుగా సిక్సర్‌గా తరలించడంతో మూడు వికెట్ల తేడాతో లయన్స్ విజయం సాధించింది. సుదర్శన్, దీపక్ రెండేసి వికెట్లు తీయగా ఆశిష్, స్టీఫెన్ చెరో వికెట్ పడగొట్టారు.


ఉత్తరాంధ్ర లయన్స్, కోస్టల్ రైడర్స్ జట్ల క్రీడాకారుల కరచాలనం

'సాక్షి' ఫొటోగ్రాఫర్‌కు జాతీయ అవార్డు


ద్వితీయ బహుమతి అందుకుంటున్న ఎండీ నవాజ్

దొండపర్తి: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్(ఏపీపీజేఏ) ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో 'సాక్షి' విశాఖ ఫొటో జర్నలిస్ట్ ఎండీ నవాజ్ ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా నవాజ్ జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

కోడిగుడ్ల ధరలు

	రూ.లలో (వందకు)
విశాఖ	470.00
విజయనగరం	474.00
శ్రీకాకుళం	474.00

చికెన్ ధరలు



చికెన్ (కిలో) (వెన్‌కాబ్)

ఫారం	: రూ.100
బ్రాయిలర్ (లైవ్)	: రూ.120
స్కిన్	: రూ.210
స్కిన్‌లెస్	: రూ.220

సండే క్లాసిఫైడ్స్ — సాక్షి

Education

■ Connect Special School the School of Special Children Speach, B.T. (Specialization for Stimulation Cognative Skills (One to One), M.V.P Colony. Ph : 83415 56811 [V- 794588]

■ Exellent Coaching for B.E, B.Tech, B.sc Mathemetics, Diploma All subjects Regular & Supplymentary.. Dwaraka Nagar 4th lane, VSP.. Cell: 87900 32848 [P-1233417]

ADMISSIONS

■ ఉచిత విద్య ఉచిత వసతి SC, ST, BC మైనార్టీ విద్యార్థులకు ANM, GNM, అనస్థీషియా... 8885999144 [G-378]

HOME TUITIONS

■ S.S.Home Tuitions LKG-PG, SSC / CBSE / ICSE, INTER (IIT/ NEET / EAMCET, +1, +2), Dip & B.Tech (All Bran) Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 4799]

JOB TRAINING

■ SAP BODS real Time Training & Job Placement. Min. Salary 1L/Month. Eligibility : Any Graduation & Career Gap. Ph : 99499 34949 [V- 4832]

ONE SITTING

■ One Sitting : 10th, Inter, Degree (All), PG (All), BBA, BCA, MBA, MCA, Dip. Engg., B.Tech, M.Tech, Dip. VET, Nursing, Pharmachy, B.Ed, Ph.D from Govt. Recog. Univs. Ph : 83417 74299 [V- 794480]

■ ONE SITTING 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., B.Ed., BBA, BCA, MBA, Nursing Pharmacy, Dip. In VET. B.Tech., from Recog., Universities in India. (for Discont.) Exam in August. ✆ : 73383 76874 [R-63]

Real Estate

COMMERCIAL FOR RENT

■ For Rent Best Business Location For offices / Coaching centers / Educational Institutes 12,500 Sft. Total : 4 Floors (1,2,3,4) @ Suraj Towers, Ramatalkies Road, Opp : Asilmetta Bus stop, Vizag. Ph : 98491 23328 [V- 17769]

COMMERCIAL SPACE FOR SALE

■ Commercial 4000 Sft. Space for Sale & Flats at Satya Kalyan Construction Pvt. Ltd. Anandapuram "Y" Jn. & Boyapalem Flats for Sale. Ph : 99661 65722, 79895 37219 [V- 2665]

FLAT FOR SALE

■ Land Owner's Group Housing well Maintiend 2 BHK 1050 sft, 3 rd floor E/F With UDS 60 Sq.yds, Lift / Car parking, 15 yrs at Lalithanagar Adj Akkayyapalem Main Road. No Mediaters pl. Ph : 94904 24991 [V- 2103]

■ MVP Colony 3 BHK, Each floor single Flat, 2300 Sft. Luxury New Flats, North Facing like individual House (Flats) with premium specifications MVP Colony @ Sector-11 (Vizag). Ph : 90009 22731, 98661 22731 [V- 11001]

FLATS FOR SALE @ MADHURAWADA Opp. WESTSIDE 300 Mtrs from NH-5, Jathara Jn. *3BHK, 1500 Sft, E/W Facing *Max. loan facility SUMO HEIGHTS: VIZAG 6281747059, 9866862798

Cool.. Cool.. Cool.. TERRACE COOLING TILES A STONE DECOR # 1-3/1, Opp.YSR Cricket Stadium, Madhurawada, Vizag- 41 Contact: 99665 88821, 99665 88831, 8886 777 888

FLATS for SALE Ready to Occupy 3BHK Deluxe FLATS 1540 sft. & 1580 sft. with Premium Interiors @ Kurmannapalem Rajiv Nagar, Vizag. Ph: 8886 777 888

LUXURY FLAT FOR SALE 1600 sft, North Facing FULLY LOADED INTERIORS with Cassette AC in Hall, Fixed Beds, Excellent Wardrobes & Sofa Set. READY TO OCCUPY Nr. Port Stadium, East Gate, B S Layout SEETHAMMADHARA, Vizag 9703992252

FLATS FOR SALE Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE ✆ 8184815118 8520957200

VILLAS FOR SALE 2 & 3 BHK Duplex Villa for Sale in Villas Project at ANAKAPALLI 45&55 Lakhs Including GST 98480 39898 70138 77535

■ రెడీ టు అక్యుపై to నరవరోడ్ MES పంపు హౌస్ దగ్గర Deluxe Flats 1100 Sft. East Facing with Carparking. Cost 35 Lakhs. ఫోన్ : 93463 32284, 90595 35450 [V- 6638]

■ 2BHK 850 Sft, North East corner Building, Ground Floor for Least Ramachandra nagar, Akkayyapalem. Ph : 79817 21981, 83092 05426 [V- 797288]

■ మద్దిపాలెం జ్యోతినగరలో 2 BHK ఫ్లాట్ @ 63 లక్షలకే అమ్మకం. 1150 + 80 Sft. N/F కార్ పార్కింగ్, లిఫ్ట్ సదుపాయంతో. ఫోన్ : 98663 01992 [V- 652]

■ 1290 Sft Builtup Area & 100 ft Parkings 4th Floor, Unit No-501 in Viswanadh Avenue S-V-18, Madhurawada Village GVMC Area Construction Complete Interest Buyers Cont : 88008 80757 [V- 794694]

■ 2 BHK (GF) 55 Sqyds Share 625 Sft. Flat S/F 40 Feet Road Near Govt. Hospital and Purushottapuram Bus Stop. 32 Lakshs. Ph : 98486 51816 [V-797258]

■ Ready to occupy 1500 sft, 3 BHK, West facing with car parking. Aiswarya Flora, Muralinagar. Ph : 99891 75867, 99853 73835 [V-776782]

■ Brand New ready to Move 1350 Sq.Ft. 3BHK Flats for Sale in Atchutapuram with 1 Year rental Agreement. Ph : 62811 59714 [V- 6198]

TDR FOR SALE with Complete Transfer Process 88975 66991

Individual Building 233 sq.yds SALE (Gr+ 3 flrs) 6000 SFT in Dabagardens suitable for any Commercial / Residential... contact : 7032437329, 7032190329

భూమి అమ్మకం విశాఖపట్నం నుండి రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ హైవే దగ్గరలో ఎల్లుప్పి రెవిన్యూ (సబ్బవరం మండలం) 6 ఎకరాల భూమి అమ్మబడును. 9393107009 (8 AM to 12 AM)

స్థలము అమ్మకము లంకెలపాలెం ఉడా లేఅవుట్‌లో 167+167 గజాల స్థలం (విడి విడిగా లేదా ఏకమొత్తంగా) అమ్మకంనకు కలదు. కేవలం గజం : 7,000/- మాత్రమే. 93932 71777

■ Dlx. Flat for sale, 1110 Sft. 2BHK E/F, W/F, Nr. Sujathanagar, Very close to BRTS Road, Ready to occupy. Contact : 98666 66900, 97003 67967 [V- 3695]

■ Ultra Luxury Ready to Occupy 3BHK Flats for Re Sale at RK Beach, Beach Facing Project beside Novotel Hotel. Contact: Laxmi 9052410253 [H-788554]

■ 3BHK Flat Gated Society North Facing 9 years Old at Purushottapuram. Ph : 9866327757 [HA-4430]

■ 3BHK, 1425Sqft, 3rd Floor, Sea Facing, 12 Decent Residents of Doctors, Engineers, Lawyer Family, Excellent Property for Immediate Sale at Kirlampudi, Vishakapatnam. No Brokerage. Contat: R S Thakur - 9893900150 [HA-4686]

■ Ready to occupy 1700Sft 3BHK Deluxe Flat Back Side of Sankethika College, Sri Surya tulasi Nagar, P.M.Palem, 9059796498, 7013862320 [G-7546]

HOUSE FOR SALE

■ వేపగుంట జంక్షన్ నుండి 300 మీ. దూరంలో (పెందుర్తి వెళ్ళే వైపు) మెయిన్‌రోడ్‌లో రెండు అంతస్తుల గల ఇల్లు మరియు ఒక షాపు అమ్మకానికి కలదు. ఫోన్ : 96425 28922, 98856 65697 [V- 797283]

■ G+3 ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మబడును. 55 లక్షలు, 40 గజాలు, సింగిల్ Bed Rooms, కంచరపాలెం, శ్రీనివాస్ నగర్, విశాఖపట్నం. Rent : 15,000/-. ఫోన్ : 74166 58899 [V- 10999]

■ పెందుర్తి - గండిగుండం హైవేకు అతి దగ్గరలో 115 గ॥లు ఇండివిడ్యువల్ ఇల్లు కట్టించి ఇవ్వబడును లేదా స్థలం అమ్మకం. సింహాచలం, అడవివరం, హనుమంతవాక మీదుగా సిటీకి దగ్గర. ఫోన్ : 98851 66445 [V- 797252]

INTERIORS

■ Modular Interiors : HDHMR Cupboards SFT 499/- onwards, 710 marine ply Sft. 580/-, Aluminum Cupboard Sft. 580/-, PVC Cupboard Sft. 490/- All type of interiors in low budget. Ph : 83408 86999 [V-651]

TOLET 1600 SFT SPACE suitable for TUTIONS CENTRE 1st floor of DOLPHIN SCHOOL Seethammadhara, nr. SFS School north Gate, VSP. contact: 98668 90860

Seconds SALES + Teak single Cots + Decorative Lights + Bathroom Fittings + Thread Mill + Geysers + Sofa sets + Wardrobe + Doors, Windows & Grills Interested buyers Contact: ✆ 79012 78677

LAND FOR SALE

■ విశాఖపట్నం నుండి రఘు కాలేజ్ దగ్గరలో తారు రోడ్డు ప్రక్కన 1 ఎకరం మామిడి తోట అమ్మకమునకు కలదు. ఫోన్ : 91107 99289 [V-794597]

PLOT FOR SALE

■ ఎయిర్‌పోర్టు దగ్గర కొత్తపాలెం నుండి నరవ వెళ్లే రోడ్డులో పరదేశమ్మ గుడి దగ్గర పంచాయితీ లేఅవుట్ నందు E/F ప్లాట్లు అమ్మకం కలదు. ఫోన్ : 79818 69451 [V- 780433]

■ 2 లక్షల 99వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి మరియు 4 లక్షల 40 వేలకే గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు @ దేవరాపల్లి. ఫోన్ : 88852 87788 [V- 794696]

■ సంగివలస విలేజ్ భీమినిపట్నం, శ్రీ సాయి ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రక్కన సర్వే నెం. 89/6లో 10 సెంట్లు సైజ్ : 54.8x80' వెస్ట్ రోడ్ ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. ఫోన్ : 78937 64463, 82474 38288 [V- 36455]

■ 400 Sq.y 40 Feet Road North Facing @ BSNL Layout VUDa Approved Nr. Ozone Valley, Madhurawada. Cont : 81425 23518, 96768 23908 [V- 650]

■ GVMC పరిధి 4 లక్షలకే 100 గజాలు. 150, 200 గజాలు - 50 బిట్లు కలవు. స్టీల్‌ప్లాంట్‌కి 7 కి.మీ.దూరంలో, EMI సదుపాయం కలదు. ఫోన్ :73864 14017, 70936 32399 [V- 794481]

■ సబ్బవరం - బలిఘట్టం శ్రీరామనగర్ లే అవుట్ 195 గజాలు రెండు రోడ్ల కార్నర్ 40 ఫీట్ రోడ్ & లంకెలపాలెం - అనకాపల్లి హైవేకి ఆనుకొని మారేడుపూడి వద్ద కమర్షియల్ స్థలం 672 గ॥ N/F. ఫోన్ : 98851 66445 [V- 797251]

■ Open Plots For Sale. VUDA Apporved Layout in Villas Project Anakapalli. Cont : 98480 39898, 70138 77535 [V-780432]

■ కూర్మన్నపాలెం శాతవాహన నగర్ నందు 276 చ॥గ॥ (36x69) సైజుగల W/F 20 అడుగుల రోడ్డు గల స్థలం అమ్మకంనకు కలదు. ఫోన్ : 93981 25195, 93921 25195 [V-1189]

■ తగరపువలస Avanthi Engg College Road చిప్పాడ Main Road "DTCP Approved" Layoutలో 220 Sq.yards Plot అమ్మకానికి కలదు. Cont : P. Srinivas : 99485 30016 [V-2042]

■ తగరపువలస ఓక్రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్‌కి 1 కి.మీ దూరంలో DTCP లేఅవుట్‌లో 233 గజాలు సౌత్ ఫేసింగ్, 40 Ft. రోడ్డు మొ॥ సౌకర్యాలతో అమ్మకానికి కలదు. ఫోన్ : 94625 55999 [V- 2779]

■ VMRDA / VUDA అప్రూవ్డ్ ఇల్లు వెంటనే కట్టుకొనుటకు Plots విజయనగరం - ఆనందపురం హైవేకి 3 మినిట్స్ మరియు భోగాపురంలో కూడా కలవు. 6 గ్రా॥ Gold Free. ఫోన్ : 73867 21402 [V-2793]

■ వేదుళ్ళనరవ రాజు గెస్ట్ హౌస్ దగ్గర 280 గజాల స్థలం అమ్మకానికి కలదు. వివరాలకు సంప్రదించండి : 7013744573 [HA-4687]

■ 240Sq. Yd. West Facing Plot at Nagavaram 60Feet Road Facing Near Atchyutapuram Vizag. Ph: 9849543876 [HA-11740]

PLOT FOR LOAN

■ PLOTS ON LOAN : VMRDA/VUDA ప్లాట్లు లోన్ సదుపాయముతో అమ్మకమునకు కలవు. ఆనందపురం ఫ్లవర్ మార్కెట్ రోడ్, రెడీ టు కన్‌స్ట్రక్షన్, ఫోన్: 73308 11149 [V- 2809]

RENT / SALE

■ NAD జంక్షన్ శాంతినగర్ 3150 Sq.Feet (or) 1495 Sq.Feet. గ్రౌండ్‌ఫ్లోర్, కమర్షియల్ ప్లాట్ సేల్‌కి లేదా అద్దెకు కలదు. సంప్రదించండి : 90102 45443, 94944 02045 [V- 2651]

R/E WANTED

■ ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థకు 1.25 ఎకరాల స్థలంలో 40 వేల చదరపు అడుగుల బిల్డింగ్ గాజువాక, కూర్మన్నపాలెం, సుజాతనగర్, పెందుర్తి పరిసరాలలో లీజు పద్ధతిలో కట్టి ఇచ్చుటకు ఆసక్తి గలవారు సంప్ర : 81799 79326 [V-10972]

TO-LET

■ 200 & 300 Sft 2nd Floor Office Space at Seethammapeta Main Road, Land Mark : Central Bank. Ph : 98496 14034, 94403 30114, 92963 00203 [V- 797270]

TO-LET COMMERCIAL

■ TOLET/ Long Lease Madhurawada 1100 Sft Commercial Maruti pdn Paradise Car Shed Junction, Highway Facing. 9440631208 [G-7503]

■ Commercial Space 1200 Sft Ground & 1st Floors For Rent East / South Facing @ Bank Street, VMRDA Complex, Muralinagar. Ph : 91584 74614 [V- 6636]

Services

ASTROLOGY

■ శ్రీ సాయిదుర్గా జ్యోతిష్యాలయం : 8సం॥లు స్థిరంగా ఉన్నారు. మీ ఎటువంటి సమస్యలకైనా కొద్ది రోజులలో శాశ్వత పరిష్కారం. SR షాపింగ్ మాల్ ప్రక్కన, కొత్త గాజువాక. ఫోన్ : 77022 01190 [V-780470]

BUSINESS OFFER

■ స్మార్ట్ స్టైల్ బిజినెస్ కార్డ్ ప్రమోట్ చేస్తూ నెలకు సులభంగా ఆదాయం సంపాదించండి ప్రతి షాప్‌కి కావాల్సిన హాట్ కేక్ ప్రొడక్ట్ కాల్ : 95059 54925 [V- 794594]

■ అద్భుతమైన వ్యాపార అవకాశం Smart work Change your life style achieve your dreams earn extra income P/F time, M/F / Rtd. వారు డబ్బులు సంపాదించాలని కోరిక పనిచేయడానికి తీరిక ఓపిక ఉన్నవారు ఫోన్ : 81064 61596 [V- 6321]

■ Prabhakar Reddy మ్యాట్రిమోని & రియల్ ఎస్టేట్ Hyd. హెడ్ ఆఫీస్‌గా నిర్వహించు వారికి Franchise కొరకు నెల్లూరు,ఒంగోలు, విశాఖపట్నం వ్యక్తులు సంప్రదించగలరు. ఫోన్ : 9391198332. [H-189245]

PASSPORT MISSING

I, JAMI YASASWINI D/o. Devatha Chakravarthy Jami, Residing at D.No.14-327/41, SF-3, PBRS Silverdale Apartments, Balaji Gardens, RRV Puram, Visakhapatnam-530 029, (AP). I have Lost My Passport (No : S8825374) The said original Passport was lost by me while I was travelling on 14-08-2023, My House to Baji Junction. If any body find it, Please Contact : 91604 69686

■ VJA, RJM, KKD, YZK నగర పరిధిలో ప్రాపర్టీస్ పై వ్యాపారస్తులకు, హౌసింగ్, మార్ట్ గేజ్, ప్రాజెక్టులపై మరియు బ్యాంకు లోన్స్ తీసుకొని కట్టలేని వారికి తక్కువ వడ్డీ పై Take ఓవర్ సలహాలకై సంప్ర: 8179665659-VJA, 8639908808-YZK [HA-11730]

■ స్త్రీ/పురుషులు, చిన్న పెట్టుబడితో ప్రతినెల 25000/- ఫిక్స్‌డ్ వేతనంతో పాటు మీకు సరిపడ ఆదాయం పొందండి. ఫోన్ : 7386425653, 7416087357 [H-189383]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10987]

LOST

■ I, Tenneti Laxmi, R/o. 39-33-17/3 Plot 311 Near RTA Office Madhavadhara, VUDA Clny, Vishakapatnam Urban 530018, Andhra Pradesh India. I have Lost my Passport No. N5371742 Issue Date : 10/12/2015, Expiry Date : 09/12/2025in Vishakapatnam. If found Please Contact : 8886465055. [HA-4682]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 794693]

■ విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార డాక్టర్స్ కోలనీలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్ : 98482 99988, 93907 98888 [V-11636]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2096]

■ సుధాకర్ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ హైటెక్ మిషన్‌తో అతితక్కువ ఖర్చుతో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా 10 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 98488 06516, 90149 03518 [V-2091]

TOURS & TRAVELS

■ గోవా, కర్ణాటక గోకర్ణ, శృంగేరి, ధర్మస్థల, ఉడిపి, మూకాంబిక +20 క్షేత్రాలు 10రోజులు Sep. 5న, దసరాకు Oct.12న రామేశ్వరం, అరుణాచలం + 30క్షేత్రాలు 10రోజులు,లక్ష్మీటూర్స్. 9866246466 [HA-13657]

www.sakshi.com

Wanted

■ Now Hiring Sales Staff, SRI Mahalaxmi Jewellers & Pearls, Jubilee Hills, Hyderabad. Join our Prestigious group for growth. Male Candidates only. Execullent pay. Ph: 9000703311, 9100112221, 9441436385. [HA-11739]

■ పెందుర్తి / గోపాలపట్నం ఏరియాలో వుంటూ కాలేజీ బస్సు నడుపుటకు లైసెన్స్ కలిగిన డ్రైవర్ కావలెను. ఫోన్ : 94946 67577 [V- 11000]

■ మీరు ఉన్న చోటు నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తూ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో నెలకు మంచి ఆదాయం సంపాదించవచ్చు. పార్ట్ / ఫుల్ టైం. 100% ఎటువంటి ఫీజులు ఉండవు. ఫోన్ : 97015 05819 [V-797285]

■ HR ఆఫీస్ అసిస్టెంట్, అకౌంటెంట్, హౌస్ కీపింగ్, రైల్వే క్లీనింగ్, స్ట్రాప్ ప్యాకింగ్ బాయ్స్, పోర్టులో సెక్యూరిటీగార్డులు, ఫీల్డ్ సూపర్‌వైజర్లు కావలెను. RSR, 3వ ఫ్లోర్ Only విమల్ షోరూంపై, జిల్లా కోర్టు - జగదాంబ రోడ్డు, వైజాగ్. ఫోన్ : 77029 59468 [V-1025]

■ Wanted Dedicated Teachers to Teach from 1st to 7th std English is must, Lady Teachers Preferable. Interested Cont : S.S.I School, Allipuram Market Road. Ph : 94408 52109 [V-2100]

■ అనుభవం కలిగిన అకౌంటెంట్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అర్హత : ఇంటర్, డిగ్రీ, మంచి జీతం. శ్రీ మహాలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, ప్రియా గార్డెన్స్, సింహాచలం. ఫోన్ : 94418 74245 [V- 1199]

■ Job's : ఫీల్డ్ సూపర్‌వైజర్లు కావలెను. సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ బాయ్స్ డైలీ రిక్రూట్ వర్క్ : 30 రోజులు, జీతం : 24 వేలు. బయోడేటా, ఫోటో, ఆధార్‌కార్డ్ వాట్సాప్ చేసి, ఫోన్ చేయండి. RSR. ఫోన్ : 77029 59468 [V-1193]

■ కావలెను : ఫేషియల్ చేయుటకు స్త్రీ -1, బ్లౌజ్ మరియు శారీఫాల్స్ కుట్టుటకు టైలర్ -1, వంటమనిషి - 1, 50-50 పార్టనర్ షిప్‌పై గాని లేదా జీతంపైకాని కావలెను. ఫోన్ : 95819 83210 [V- 2095]

■ Wanted Site Engineer and Supervisors, Qlf : B.E / B.Tech (Electrica & Civils) & Any Graduate Contact : 70329 02312 [V- 797281]

■ కైలాసగిరి రోడ్డు దగ్గర మిల్క్ బూత్ & ఎండాడలో జనరల్ స్టోర్‌లో పార్ట్ టైమ్ వర్క్ చేయుటకు సేల్స్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. 7 గంటల డ్యూటీ, టైమింగ్స్ : 2 to 9 PM, జీతం : 7,000/-, కైలాసగిరి & ఎండాడ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఫోన్ : 85009 32496, 73964 62489 [V- 797275]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, హౌస్ కీపింగ్ (Female), బెల్‌బాయ్స్ (Male) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర : 92462 34599 [V- 2633]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు M/F మార్కెటింగ్ టీమ్, Rtd. ఉద్యోగులు కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత, నో ఫీల్డ్ వర్క్, వర్క్‌ఫ్రమ్ హోమ్ సౌకర్యం. ఫోన్ 99485 30016, - పి.శ్రీనివాస్ [V- 644]

■ ప్రముఖ అగ్రగామి సంస్థలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. AGM's / బ్రాంచ్ డవలప్‌మెంట్ మేనేజర్స్ / మేనేజర్స్, స్త్రీలకు ప్రాధాన్యత, కేంద్ర, రాష్ట్ర, ప్రైవేటు, పబ్లిక్, ఇన్సూరెన్స్ రంగాల్లో Rtd. వారు అర్హులు. వయస్సు 30+, నో ఫీల్డ్‌వర్క్, ఆదాయం + ఇన్సెంటివ్స్ అపాయింట్‌మెంట్ ఇంటర్వ్యూలో నిర్ణయించబడును. ఇంటర్వ్యూలు ఈరోజు, రేపు. ఫోన్ : 99854 61280 [V- 647]

■ వైజాగ్‌లో ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీకి ఫుల్ / పార్ట్ టైం ఉద్యోగులు కావలెను. టీం లీడర్స్ / మార్కెటింగ్ మేనేజర్స్ 27 సం॥పైబడి ఇన్సూరెన్స్ ఏజెంట్స్ కూడా అర్హులే. ఫోన్ : 98481 60786 [V- 2523]

■ Wanted Team Leaders / Managers M/F వైజాగ్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో స్థిరపడాలంటే వారికి అద్భుతమైన అవకాశం. అనుభవం ఉన్నవారికి & రిటైర్మెంట్ అయిన వారికి ప్రాధాన్యత. Very Attractive Incentives & Gifts, International Tours. ఫోన్ : 97041 17055 [V- 6323]

■ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం. 040-41892546 [G-7337]

■ MEENAXY PHARMA(P) Ltd, Wanted Accountant-01, Sales Executives-2, MBA Marketing-4 at Hyderabad. ✆ 90005 95965, 96183 50980. [O-191577]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 9848571888. [HA-529]

■ మీ మొబైల్ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221522]

■ చిలకలూరిపేటలోని మా ఫ్యామిలీ రెస్టారెంట్ నందు కుండ బిర్యాని, బొంగు చికెన్, మొ॥నవి చేయుటకు వంట మాస్టారులు కావలెను. భోజనం+వసతి+ ఆకర్షణీయమైన జీతం. 8309295896, 8142038308(w) [G-887]

■ స్పా థెరపిస్ట్ (F) కావలెను. ఫ్రీ ట్రైనింగ్‌తో పాటు ఆకర్షణీయమైన జీతం+వసతి+ఇన్సెంటివ్స్ పొందండి. వయస్సు: 30 సం॥ లోపు. ప్లేస్: హైదరాబాద్. వివరాలకు 84649 77776 [B-735]

■ మా ఆఫీస్ నందు టెలికాలింగ్ & మార్కెటింగ్ చేయుటకు కంప్యూటర్ వర్క్ వచ్చిన వారు M/F కావలెను. Q: ఇంటర్ / ఆపైన. జీ॥ 10,000/-/ఆపైన సంప్ర॥ ✆ 80083 23898 [O-191587]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.